RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
నిష్పక్ష రీతిలో వెలువడుతు విశిష్ట ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా అక్రి డిటేషన్ ఇన్చార్జులు, మండలం వారిగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 01 పేజీలు: 12 శనివారం 07 జూన్ 2025


## కాళేశ్వరం కూలితే గంధమల్లకు నీళ్లు ఎలా వస్తాయి...



మన సాక్షి గొంతుక డెస్క్ కాళేశ్వరం కూలి ఉంటే గంధమల్ల ప్రాజెక్టుకు గోదావరి జలాలు ఎట్లా వస్తాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎంఎల్ఏ తన్నీరు హరీశ్‌రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు.దుబ్బాకలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గంధమల్ల ప్రాజెక్టు కాళేశ్వరంలో అంతర్భాగమని అన్నారు. ఇన్ని రోజులూ కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం చేసిన రేవంత్ రెడ్డి గంధమల్ల ప్రాజెక్టుకు కొబ్బరికాయ కొట్టడంతో అన్నీ అబద్ధాలే మాట్లాడారని తేలిపోయిందని అన్నారు. రేవంత్ రాజకీయాల కోసమే కాళేశ్వరం పై తప్పుడు ప్రచారాలు చేశారని ప్రజలకు అర్థమైందని అన్నారు. 'మూసీ నదిలో సైతం గోదావరి జలాలు తీసుకొస్తానని అంటున్నావు%ం%అవి కూడా కాళేశ్వరం జలాలే' అని అన్నారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను స్టే ఇచ్చి ఆపింది అప్పటి సిఎం కెసిఆరే అని అన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి విజయవాడ వెళ్లి అక్కడి సిఎం చంద్రబాబును కలిసి బజ్జీలు తినవచ్చారే తప్ప చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు.

## 'మంచి నీళ్ల మహా ప్రభో'..

### భారత్ కు 4 లేఖలు రాసిన పాకిస్థాన్



మన సాక్షి గొంతుక డెస్క్ భారత్ తీసుకున్న అత్యంత కఠినమైన నిర్ణయాల్లో సింధూ జలాల పంపిణీ నిలిపివేత ఒకటి. తాజాగా సింధూ జలాల ఒప్పందంపై భారత్ కు పాకిస్థాన్ 4 లేఖలు రాసింది. భారత్ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని లేఖలో కోరింది పాక్. సింధూ జలాల నిలిపివేతతో పాకిస్థాన్ తీవ్ర సంక్షోభంలోకి జారుకుంటోందని పేర్కొంది. పాకిస్థాన్ కు నీళ్లు కట్ చేసి దాదాపు 2 నెలలు కావొస్తోంది. దీంతో ఆ దేశం తీవ్రంగా నీటి సంక్షోభం ఎదుర్కొంటోంది. ఈ మేరకు సింధూ నది జలాల పంపిణీ రద్దు నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని పాక్ పట్టుబడుతోంది. ఇప్పటికే భారత ప్రభుత్వానికి 4 లేఖలు రాసింది.పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. " సింధూ జలాల పంపిణీని రద్దు చేస్తూ భారత్ తీసుకున్న ఏకపక్షనిర్ణయం క్షమించరానిది. ఇది అనైతికం. అసాంఘీకం. రాజకీయాల లబ్ధికోసం లక్షల మంది ప్రాణాలు కోల్పోవాలా..? పాకిస్థాన్ ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఎప్పటికీ ఒప్పుకోదు" అని కీలక వ్యాఖ్యలు చేశారు.



## రాజ్యసభకు కమల్హాసన్ నామినేషన్

మన సాక్షి గొంతుక డెస్క్ కన్నడ భాషపై తన వివాదాస్పద వ్యాఖ్యలతో వాయిదా పడిన ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయం (ఎంఎన్ఎం) పార్టీ అధినేత కమల్ హాసన్ రాజ్యసభ నామినేషన్ ప్రక్రియ ఎట్టకేలకు పూర్తయింది.శుక్ర వారం ఆయన తమిళనాడు సచివాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి తమిళనాడు ముఖ్య మంత్రి ఎం.కె స్టాలిన్, రాష్ట్ర మంత్రి ఉదయనిధి స్టాలిన్ హాజరైకమల్కు మద్దతు తెలిపారు. వాస్తవానికి, కమల్హాసన్ బుధవారమే నామినేషన్ వేయాల్సి ఉంది.

## ఎమ్మెల్యేల పనితీరుపై పీసీసీ చీఫ్ కీలక వ్యాఖ్యలు..

మనసాక్షిగొంతుకడెస్క్ మంత్రిపదవులుఆశిస్తున్నఆశావ హులుచాలాఅసంతృప్తిగా ఉన్నారు. ఇంకా ఎన్నాళ్లీనిరీక్షణంఅంటూవాపోతు న్నారు.మంత్రివర్గ విస్తరణపై పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ నెలలోనే మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశం ఉందన్నారు. ఇక, ఎమ్మెల్యేల పనితీరుపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలు తమ పనితీరును బేరీజు వేసుకోవాలని సూచించారు.

## ఒక్క నోటీసు తో ఆగమాగం అయితుండు..

### దెయ్యాల రాష్ట్ర సమితిని తరిమికొట్టాలి





మన సాక్షి గొంతుక డెస్క్ సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. అది బీఆర్ఎస్ కాదు డీఆర్ఎస్.. భారత రాష్ట్ర సమితి కాదు... దెయ్యాల రాష్ట్ర సమితి అని తీవ్రస్థాయిలో విమర్శించారు.ఇంటి బిడ్డనే చుట్టూ దయ్యాలు ఉన్నాయని బయటపెట్టినా... ఆ దయ్యాల నాయకుడు సమాధానం చెప్పడం లేదని ఎద్దేవా చేశారు. ఈ కొరివి దెయ్యాలను తెలంగాణ పొలిమేరల వరకు తరిమికొట్టాలన్నారు. ఆలేరు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన-ప్రగతిబాట బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు.తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. భారత రాష్ట్ర సమితి కాదు... దెయ్యాల రాష్ట్ర సమితి అన్నారు. పదేళ్ల దోచుకుతిన్న రాబందులు మమ్మల్ని ప్రశ్నిస్తారట అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక్క నోటీసు ఇస్తేనే ఆగమాగం అయితుండు.. జవాబు చెప్పాల్సింది పోయి విమర్శలు చేస్తుండు. ముందు నీ బిడ్డ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పు అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆలేరు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన-ప్రగతిబాట బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# 57 ఏళ్ల వయసులో యూట్యూబ్ స్టార్ గా
# రాణిస్తున్న రవీంద్ర..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 6 హైదరాబాద్ ఎత్తు నాలుగడుగులు దాటదు. బక్కపలచటి మనిషి. సినిమా హీరోల వంటి ముఖమూ కాదు. అసలు పేరు రవీంద్ర.వయసు 57 ఏళ్లు. అయినా అతను డ్యాన్సులేస్తాడు. అతను వేసే డ్యాన్సులను జనం వెర్రిగా చూస్తారు. లక్షలాది వీక్షకులతో యూట్యూబ్ స్టార్‌గా మారిన పొట్టిమామది శ్రీకాళహస్తి సమీపంలోని భీమవరం.ఏడో తరగతిలో ఉండగానే అమ్మ బ్లడ్ క్యాన్సర్‌తో చనిపోయింది. ఇతని తండ్రి వెంకటకృష్ణయ్య 18 ఎకరాల భూమి, ఇల్లుతో పాటు వీధినాటకాలనూ వారసత్వంగా అందించారు. అతని నాటకాల పిచ్చి చూసి నాలుగు ఎకరాలు అమ్మేసి ఆ డబ్బులు ఇతని చేతిలో పెట్టాడు తండ్రి. ఇంకేముంది శ్రీకాళహస్తి జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివే రవీంద్ర వెంటనే మద్రాసు రైలెక్కేసాడు. మద్రాసులో రెండు నెలల పాటు షూటింగులు ఎక్కడ జరుగుతుంటే అక్కడ వాలిపోయేవాడు. షూటింగులు చూస్తూ కలల్లో తేలిపోయే వాడు. కలలతో పాటూ చేతిలోని డబ్బులూ కరిగిపోయాయి. ఆకలి మాత్రమే కళ్ల ఎదుట నిలిచింది. కడుపు నింపుకోవడానికి మద్రాసులోనే ఒక హీరోయిన్ ఇంటి దగ్గర కుక్కలను చూసుకునే పనికి కుదిరాడు. ఎప్పటికైనా సినిమా వాళ్ల చూపు ఇతని మీద పడుతుందనే ఆశ నెరవేరలేదు. మద్రాసు రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫాం మీద ఆకలితో పడున్న నన్ను చూసి పోలీసులు నాయుడుపేటకు రైలెక్కించారు. చేతిలో చిల్లిగవ్వ లేదు. రైలు దిగి 50 కిలోమీటర్లు నడుచుకుంటూ భీమవరానికి చేరుకున్నాడు. తండ్రి లివర్ క్యాన్సర్‌తో కన్నుమూశాడు. పుట్టిన ఊళ్లో అనాథగా మిగిలిన ఇతనికి వారాల వంతున ఇంటికొకరు అన్నంపెట్టారు.ఆ తరువాత వెంకటగిరిలో ఓ బారులో సప్లయర్‌గా పనిచేసాడు. ఇల్లరికం ఉంటే తన కూతుర్ని ఇస్తానని ఇతని మేనత్త గంగమ్మ చెప్పడంతో, సుబ్బరత్నను పెళ్లి చేసుకున్నాడు. ముగ్గురు కొడుకులు పుట్టారు. నాటకాల పిచ్చిని బలవంతంగా అణచుకుని మేకలు మేపుకుంటూ బతుకుతుండగా మేర్లపాకకు చెందిన ప్రజ్వల్ అనే యువకుడు ఇతన్ని యూట్యూబ్‌లోకి లాక్కొచ్చాడు. ఇతనిలాగే సినిమా పిచ్చి ఉన్న ప్రజ్వల్ టెక్నాలజీ తెలిసిన వాడు. మొబైల్ కూడా వాడడం తెలీని ఇతన్ని యూట్యూబ్ స్టార్‌ను చేసేశాడు. వీరిద్దరూ చేసిన సినిమా సెలక్షన్స్ అనే నాలుగున్నర నిమిషాల కామెడీ స్క్రిప్ట్‌కు 20 వేల వ్యూస్ రావడంతో వరుసగా 33 స్క్రిప్ట్‌లు చేశారు. ఆ తర్వాత పీఆర్ మ్యూజికల్స్ అనే పేరుతో మరో చానల్‌ను ప్రారంభించి కవర్‌సాంగ్స్ చేయడం మొదలు పెట్టారు. ఇక్కడే అప్పటివరకు రవీందర్ గా ఉన్న ఇతని పేరు పొట్టిమామగా మారింది. పొట్టి మామతో కలిసి డ్యాన్స్ చేసేందుకు జోడీ దొరకకపోవడంతో జ్యోత్స్న అనే చిన్న పాపతో మొదటి పాట చేశాడు. చిరంజీవి స్నేహం కోసం సినిమాలోని కైకలూరి కన్నెపిల్ల పాట మూడు మిలియన్ల వ్యూస్‌తో సంచలనం అయింది. ఆ తరువాత కుసుమ అనే అమ్మాయి,తిరుపతికి చెందిన డిగ్రీ విద్యార్థిని ఉష అనే అమ్మాయి,ఇలా వీరంతా టీం గా ఏర్పడి వరుసగా చిరంజీవి పాటలతో వీడియోలు చేశారు. ఇవన్నీ బాగా ట్రెండింగ్ అయ్యాయి. దీంతో వరుసగా ఈవెంట్ల అవకాశాలు వచ్చాయి. వాటితో పాటూ డబ్బులు కూడా వచ్చాయి. ఒకప్పుడు ఇతను వెంటబడితే వెనక్కిపోయిన సినిమా అవకాశాలు ఇప్పుడు వెతుక్కుంటూ వస్తున్నాయి.ఇప్పుడు ఏకంగా హీరో రామ్‌చరణ్ సినిమాలో నటించే అవకాశం వచ్చింది.మెగాస్టార్ చిరంజీవిని కలవాలన్నది నా కల. ఆశయం. లక్ష్యం. చిరంజీవి గారి పుట్టినరోజునే పొట్టి మామ పుట్టిన రోజు కావడం గమనర్హం.




# ఆపదలో అండగా
# సహాయం అందజేత



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం,పోచన్నపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన కొప్పు మల్లయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం గా పోతుల రాములు యాదవ్ ( సామాజిక సేవ కార్యకర్త) 5000 వేల రూపాయలు అందజేయడం జరిగింది. వీరి వెంట బుడిగ రామచంద్రం ,నీల పాపయ్య, నర్సింగ ఎల్లేష్, దొమ్మాట వెంకటేష్ ,కొప్పు ఉప్పలయ్య ,సంగమల్ల బాపిరాజు, కోక్కలకొండ సిద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.



## హుస్నాబాద్ లో అంగరంగ వైభవంగా
# తెలంగాణ రైతు మహోత్సవం

### చేర్యాల మార్కెట్ కమిటి చైర్మన్ నల్లా నాగుల శ్వేత వెంకన్న

మన సాక్షి గొంతుక సిద్ధిపేట:శుక్రవారం జిల్లాలోని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ లో అంగరంగ వైభవంగా తెలంగాణ రైతు మహోత్సవం ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు హాజరై ఈ కార్యక్రమం ను ప్రారంభించారు. కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్ తో పాటు తెలంగాణ ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి పాల్గొన్నారు.ఈ మహోత్సవానికి రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ప్రత్యేకంగావ్యవసాయ,ఉద్యానవన, పశుసంవర్ధక మరియు మత్స్య శాఖ,వ్యవసాయ అనుబంధ రంగాల ప్రైవేట్ కంపెనీలకు సంబంధించిన 150 స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. మహోత్సవ కార్యక్రమానికి సిద్ధిపేట జిల్లా కలెక్టర్ జిల్లా అధికార యంత్రాంగం,ఆయిల్ ఫెడ్ సిబ్బంది,మార్కెట్ కమిటీ చైర్మన్లు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన
# వ్యక్తికి ఆర్థిక సహాయం..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 6 హైదరాబాద్ కొందుర్గ్ గ్రామానికి చెందిన ఫోటో గ్రాఫర్ జిల్లెల మహేష్ రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలతో హాస్పిటలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి వెంటనే ఆర్థిక సహాయం అందజేసిన తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి.. కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ జి విజయ్ కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ దేవుని ఆశీస్సులతో తొందరగా జిల్లెల మహేష్ కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని ఆయన అన్నారు.

## పచ్చని పోలాలను విధ్వంసం చేస్తూ కాలుష్యాన్ని
# వెదజల్లుతున్న ఫ్యాక్టరీ




మన సాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ 06-06-2025వ్యతిరేకంగా రైతులు తిరగబడిన పోరాటంలో చెలరేగిన హింసకు బాధ్యుడిగా జనం సాక్షి పత్రిక సంపాదకుడు రెహమాన్ పై కేసు పెట్టడాన్ని బాధ్యతా యుతమైన పత్రిక ఎడిటర్ పై అక్రమ కేసులు పెట్టడం అన్యాయమని యాజమాన్యం ఇచ్చిన తప్పుడు ఫిర్యాదుపై సమగ్ర విచారణ జరిపించి సంపాదకుడు రెహమాన్ పై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలని జిల్లా ఐడిఓసి కార్యాలయం లో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు కు వినతి పత్రం అందజేసిన జోగులాంబ గద్వాల్ జిల్లా జర్నలిస్టులు.నల్లన్న,మల్లికార్జున్ గౌడ్, ముకుందరావు,నెమలి కంటి విజయ్, సురేష్,లోకేష్,హరి ప్రసాద్ గౌడ్, తీర్థ చారి,వెంకటేష్ గౌడ్,బలరాం,కాశపోగు జాన్,రాజు,తిరుమలేష్,సుదర్శన్ గౌడ్, శ్రీను,ఆనంద్ తదితరులు విలేకరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ చౌరస్తాలో నిరసన




మన సాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ 06-06-2025టి యు డబ్ల్యూ జే ఐజేయు జోగులాంబ గద్వాల జిల్లాడిఎస్పి మొగులయ్యకు, కలెక్టరేట్ సూపరిండెండ్ కరుణాకర్ కు వినతి పత్రాలు అందజేత అక్రమంగా అన్యాయంగా జనం సాక్షి ఎడిటర్ రహమాన్ పై కేసు నమోదు చేయడానికి నిరసిస్తూ శుక్రవారం టి యు డబ్ల్యూ జే ఐ జే యు జిల్లా అధ్యక్షుడు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టి డీఎస్పీ మొగులయ్య, కలెక్టరేట్ సూపర్డెంట్ కరుణాకర్ వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి, రామకృష్ణ మాట్లాడుతూ.బుధవారం ఈనెల నాల్గవ తేదీన రోజున జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలోని ఆలంపూర్ నియోజకవర్గ రాజోలి మండలంలోని పెద్ద ధన్వాడ గ్రామ సమీపంలో ఫ్యాక్టరీ నిర్మాణం దగ్గర జరిగిన గొడవలో జనం సాక్షి, జనం టీవీ ఎడిటర్ రహమాన్ ను అన్యాయంగా, అక్రమంగా కేసు నమోదు చేసి ఎఫ్ ఐ ఆర్ లో ఏ2 నిందితునిగా చేర్చారు. వాస్తవంగా పత్రిక ఎడిటర్ నాల్గవ తేదీ బుధవారం రోజు హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో ఉన్నాడు. దీనికి తగ్గ సాక్షాలు ఉన్నాయి. కానీ ఫ్యాక్టరీ యజమాన్యం అన్యాయంగా, దుర్మార్గంగా ఈ కేసులో సంబంధంలేని వ్యక్తులపై ఫిర్యాదు చేసి ఇబ్బందులకు గురి చేసేలా చూస్తున్నారు. దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నాం. గొడవలు సంబంధం లేని, సంఘటన స్థలం దగ్గర లేని పత్రిక ఎడిటర్ పై అక్రమ కేసులు ఎత్తివేయాలి. దీనిపై ఎంక్వయిరీ చేసి మమ్మల్ని ఒక వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీవీ వెంకటేష్, ఆంధ్రప్రభ మధు, ఏబీఎన్ పురేందర్, హరికృష్ణ, మన తెలంగాణ ముస్తఫా, సిరాజ్, 4 టీవీ ఇబ్రహీం, చుక్క సుదర్శన్, కిరణ్ జహీర్, ఇస్మాయిల్, ఆనంద్, మూర్తి, సంగమేశ్వరప్ప, రామాంజనేయులు, నరసింహులు, మహబూబ్, గోపాల్, రఘు తదితరులు పాల్గొన్నారు.పి. రవీందర్ రెడ్డి టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు, జోగులాంబ గద్వాల జిల్లా.రామకృష్ణ టి యు డబ్ల్యూ జే ఐ జే యు జిల్లా ప్రధాన కార్యదర్శిజోగులాంబ గద్వాల జిల్లా




## నూతన మగ్గం వర్క్ షాప్ ప్రారంభోత్సవానికి

మన సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ 06-06-2025గద్వాల నియోజకవర్గం గట్టుమండలం బల్గెరగ్రామంలో వర్షిణి కంప్యూటర్ ఎంబ్రాయిడరీ వర్క్ %డ% మగ్గం వర్క్ షాప్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి,ప్రారంభించారు. అనంతరం, బాసు శ్యామల హనుమంతు నాయుడు గారిని షాప్ యజమాని శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కిష్టప్ప,బాసు గోపాల్,ముని మౌర్య,బాసు బొజ్జయ్య నాయుడు,రాజు,చాకలి శ్రీనివాసులు,గుడిసె నాగేష్, కురవ చంటి,బాసు నరసింహ,తిమ్మప్ప,ఈరన్న,%ణ.=%.నాయుడు,వీరేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుల
# అక్రమ అరెస్టు




జూన్ 6 మన సాక్షి గొంతుక ఆత్మకూర్(ఎం)ఆలేరు నియోజకవర్గం తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి బాట ముఖ్యమంత్రి సభ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు లగ్గాని రమేష్ గౌడ్, మొరిపిరాల మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి తదితరులను అరెస్టు చేసి మేడిపల్లి పోలీస్ స్టేషన్లో నిర్బంధించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అరాచకపాలన కొనసాగిస్తూ అక్రమ అరెస్టు, నిర్బంధాలతో పోలీస్ వ్యవస్థని అడ్డుపెట్టుకొని పరిపాలన సాగిస్తున్న రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల ముందు ఏనాడో చిల్లర ముఖ్యమంత్రిగా ముద్ర వేసుకున్నాడు... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చి ప్రజా పాలన కొనసాగించాలని డిమాండ్ చేశారు,లేని పక్షాన పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలకు సిద్ధమవుతామన్నారు,

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 07 జూన్ 2025



## సీఎం ఎం.కె స్టాలిన్ ను మర్యాదపూర్వకంగా
## కలిసిన కలివేముల మధుబాబు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి తమిళనాడు రాష్ట్ర సిఎం ఎం.కె స్టాలిన్ ను శుక్రవారం చెన్నైలోని ఆయన నివాసంలో శంకర్‌పల్లి మున్సిపాలిటీకి చెందిన యువ నాయకుడు కలివేముల మధుబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మధుబాబు మాట్లాడుతూ సీఎం స్టాలిన్ నాయకత్వంలోని ప్రభుత్వం తీసుకుంటున్న సామాజిక న్యాయం మీద ఆధారిత విధానాలను ప్రశంసించారు. వర్ణ,కుల ఆర్థిక వెనుకబడిన వర్గాల అభివృద్ధికి స్టాలిన్ అమలు చేస్తున్న కార్యక్రమాలు దేశానికి మార్గదర్శకంగా ఉన్నాయని కొనియాడారు. న్యాయం, సమానత్వం, మానవహక్కులు వంటి విలువలపై స్టాలిన్ చాలా పట్టుదలతో ఉన్న విధానం చాలా గొప్ప విషయమని తెలిపారు. స్టాలిన్ లాంటి సీఎం దేశానికి చాలా అవసరమని పేర్కొన్నారు. సామాజిక న్యాయం కోసం పోరాడుతున్న ప్రతి ఒక్కరికి సీఎం స్టాలిన్ నాయకత్వం శక్తిని ఇస్తుందని తెలియజేశారు. సీఎంతో భేటీ స్ఫూర్తిదాయకంగా మిగిలిందన్నారు. అనంతరం సీఎం స్టాలిన్ ఆయన తండ్రి కరుణానిధి జీవిత చరిత్ర పుస్తకాన్ని మధు బాబుకు జ్ఞాపికంగా ఆటోగ్రాఫ్ చేసి అందజేయడం గొప్ప విషయం అన్నారు.



## శంకర్‌పల్లి మున్సిపల్ కమిషనర్ కు శుభాకాంక్షలు
## తెలిపిన చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి శంకర్‌పల్లి మున్సిపాల్టీకి ఉత్తమ పర్యావరణ అవార్డు వరించింది. ఈ సందర్భంగా శుక్రవారం చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ యోగేష్ ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నా నియోజకవర్గంలోని శంకర్‌పల్లి మున్సిపాల్టీకి ఉత్తమ పర్యావరణ అవార్డు రావడం ఆనందంగా ఉందన్నారు. పట్టణాన్ని మరింత అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే, కమీషనర్ కు సూచించారు. కార్యక్రమంలో మేనేజర్ అంజనీ కుమార్, మున్సిపల్ సిబ్బంది ఆనంద్ పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణవేణి హైస్కూల్ ప్రారంభోత్సవంలో...
## గౌడ సంఘం నాయకులు,



ఖిల్లా ఘనాపూర్ మండల్ జూన్ 6 (మన సాక్షి గొంతుక ): వనపర్తి జిల్లా పెబ్బేరుమున్సిపాలిటీలోని వీరంపేట ఆంజనేయస్వామి గుడి సమీపంలో శ్రీ కృష్ణవేణి హైస్కూల్ నూతన ప్రారంభోత్సవంలో పాల్గొన్న గౌడ సంఘం నాయకులు పాఠశాల డైరెక్టర్ ఎం. రాఘవేందర్ గౌడ్ ను అభినందిస్తూ పాఠశాల లో విద్యార్థి విద్యార్థులకు చక్కటి విద్యను అందించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అక్కి శ్రీనివాస్ గౌడ్, రామన్ గౌడు, బస్వరాజ్ గౌడ్,మోహన్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా
## దినోత్సవ కరపత్రాలు విడుదల





మన సాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ 06-06-2025శుక్రవారం మల్దకల్ మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో హెూమియోపతి డాక్టర్ జయమ్మ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం సూపరింటెంట్ నర్సన్న వారి సిబ్బంది చేతుల మీదుగా భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈనెల 21 వ తేదీన యోగ దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంలో హెూమియోపతి డాక్టర్.జయమ్మ మాట్లాడుతూ.... యోగాసనాల ప్రాముఖ్యత,వ్యాధి నిర్ధారణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఫార్మసిస్టు మహేశ్వరి,యోగా శిక్షకుడు కృష్ణ, అటెండర్ శంకరన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలే గ్రామాలకు పట్టుగొమ్మలు.
## మల్లకల్ మండల విద్యాధికారి జి.సురేష్,

మన సాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ 06-06-2025జోగులాంబ గద్వాల జిల్లా మల్లకల్ మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ నందు నేడు బడిబాట కార్యక్రమంలో భాగంగా 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి గ్రామ సభను ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి జి.సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలే గ్రామాలకు పట్టుకొమ్మలని , గ్రామంలోని పెద్దలు,యువత, తల్లిదండ్రులు ప్రతి ఒక్కరూ కర్తవ్యం గా భావించి 6 నుంచి 14 సంవత్సరాల వయస్సు గల ప్రతి విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. మన పాఠశాల లను మనమే కాపాడుకోవాలని ప్రైవేటు విద్యాసంస్థల కంటే ప్రభుత్వ విద్యా సంస్థలు అన్ని రకాల సదుపాయాలు కలిగి ఉన్నాయని అదే విధంగా అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉంటారని సూచించారు. అందరితో కలిసి బడిబాట ప్రతిజ్ఞ చేశారు.నూతన విద్యా సంవత్సరానికి సంబంధించిన ఏకరూప దుస్తులను ఎంఈఓ గారికి ఏపీఎం నరహరి అందజేశారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘాలు, పంచాయతీ సెక్రటరీ తిరుమలయ్య,ఏపీఎం నరహరి,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సుజాత,స్టిచ్చింగ్ ఏజెన్సీ మెంబర్ లక్ష్మి , ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి, బలరాం, భాస్కర్,గీత,రిజ్వాన, లక్ష్మి, ఈశ్వరి బాయ్ తదితరులు పాల్గొన్నారు.




ఖిల్లా గణపురం మండలం గట్టుకడిపల్లి గ్రామంలో బీజేవైఎం కార్యకర్త వివాహ వేడుకలో జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మ్యాతరి శివ శంకర్ బీజేవైఎం మండల అధ్యక్షులు కొరిగెల గోపి ముదిరాజ్,బజరంగ్దళ్ జిల్లా ప్రముఖ శివ,మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఖిల్లా ఘనాపూర్ మండల్ జూన్ 6 (మన సాక్షి గొంతుక)

## పుట్టు చీర కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించిన...
## -మాజీ మంత్రి వర్యులులి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,



ఖిల్లా ఘనాపూర్ మండల్ జూన్ 6 (మన సాక్షి గొంతుక):వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపూర్ బాదం సరోజినీ దేవి ఫంక్షన్ హాల్ లో జరిగిన మానాజిపెట్ హరిగాల కృష్ణ కుమార్తె పుట్టు చీర కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చిన్నారిని ఆశీర్వదించారు.మాజీ మంత్రి వారి వెంట బీ అర్ యస్ పార్టీ సీనియర్ నాయకులు , కార్యకర్తలు , గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డలకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం






మన సాక్షి/వరంగల్/ప్రతినిధి(సంగి నాగేందర్):పేదింటి ఆడబిడ్డలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని 14వ డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య,సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్ అడుప మహేష్ అన్నారు.శుక్రవారం 14వ డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్ లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు లబ్ధిదరులకు కళ్యాణ లక్ష్మి /షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కార్పోరేటర్ తూర్పాటి సులోచన సారయ్య,పీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్ అడుప మహేష్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు రావాలంటే అనేక నెలలు సమయం పట్టేదని కానీ ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్కువ సమయంలోనే చెక్కులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.పార్టీలకు అతీతంగా అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందిస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు పస్తం శంకర్,ఏనుమాముల గ్రామ అధ్యక్షుడు సౌరం చిన్ని,బాలాజీ నగర్ గ్రామ అధ్యక్షుడు కడెం కుమార్,ఎస్సార్ నగర్ గ్రామ అధ్యక్షుడు మచ్చర్ల స్టాలిన్,ఇందిరమ్మ కమిటీ మెంబర్ పత్రి రాజేష్,14వ డివిజన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సుందరయ్య నగర్ గ్రామ అధ్యక్షుడు త్రికోవెల శీను,సౌరం ప్రభాకర్,సౌరం అభిలాష్,ఎండి సంధాని,ఇసుబ్,ముసలమ్మ కుంట ఫేస్ వన్ కాశెట్టి కమలాకర్,ఇందిరమ్మ కమిటీ మెంబర్ ఏకాబ్రచారి,తిరుపతి దస్రు నాయక్,ఎస్సార్ నగర్ యూత్ అధ్యక్షుడు తాళ్ల పెల్లి రాకేష్,పల్లకొండ చందు తదితరులు భారీగా పాల్గొన్నారు.

## రైతు సదస్సును అడ్డుకున్న గ్రామస్తులు



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం కొప్పోల్ లో రైతు సదస్సును శుక్రవారం గ్రామస్తులు అడ్డుకున్నారు. తమ గ్రామంలోని దేవాలయ భూములకు సర్వే చేసి హద్దు రాళ్ళు పాతమని ఎన్నిసార్లు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్న పట్టించుకోవట్లేదని, ఆలయ భూములను కబ్జా చేసిన వ్యక్తులకు అధికారులు సహకరిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.మార్చి 21న జరగాల్సిన ఆలయ భూముల సర్వే అర్థంతరంగా నిలిపి వేశారన్నారు.పై అధికారుల ఒత్తిడితోనా లేక కబ్జాదారులకు అధికారులు సహకరిస్తున్నారా? అని నిలదీశారు. స్పందించిన దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి సోమవారం నోటీసులు జారీ చేసి వారంలో ఆలయ భూముల సర్వే మొదలు పెడతామని చరవాని ద్వారా హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అయితగోని పరమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ తిరుగుడు లింగారెడ్డి, అయితగోని కృష్ణ గౌడ్,గ్రామ యువకులు పోల లక్ష్మీనారాయణ,కొత్త నాగరాజు, తేలుకుంట్ల రవి, పందుల రమేష్,కొట్ర రమేష్, మామిడి నరేష్,ఎడ్ల నరేష్, పోలేపల్లి నగేష్,బొమ్ము నాగరాజు, ఆవుల కుమార్,ఆవుల మహేష్,మారపాక రామకృష్ణ, కన్నెబోయిన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వివాహ మహెూత్సవ
## కార్యక్రమం లో పాల్గొన్న



మన సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్06-06-2025బహుజన సమాజం పార్టీ జిల్లా నాయకులు బండారి %౦% రాజు గట్టు వాసు ఎలక్ట్రికల్ మెకానిక్ వెన్నెల ఏసన్న.ఆరగిద్దపాస్టర్ సురేష్ చాగదోని భాస్కర్ జోగులాంబ గద్వాల్ జిల్లాగట్టు మండలం బలిగేరా సీనియర్ నాయకులు ముక్కరయ్య కుమారుడు మధు వెడ్స్ శృతి గార్ల నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించిన నాయకులు

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# టీబీ ముక్త్ భారత్ అభియాన్

మన సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ 06-06-2025

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని రామ్ నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యందు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సిద్ధప్ప ఆధ్వర్యంలో ప్రోగ్రామ్ కార్యక్రమం ప్రారంభించడమైనదికార్యక్రమం ముఖ్య ఉద్దేశం టీబీ లక్షణాలతో బాధపడుతున్న వాళ్లను ఐరిస్క్ పాపులేషన్ ను అందులో షుగర్ వాలను బిపి ఉన్న వాళ్లను 60 సంవత్సరాల పైబడిన వాళ్లను టిబి ఉన్న వాళ్లను మరియు గతంలో టిబి ఉన్న వ్యక్తులను మరియు వారి యొక్క కుటుంబ సభ్యులను అందరికీ టీబీ టెస్టులను చేయించడం అవుతుంది నేడు 12 మంది ఎక్స్రే రే మరియు 30 మందికి గళ్ళ పరీక్ష చేయించడం అయినది ఈ కార్యక్రమము జిల్లా మొత్తము జరుగుతుంది ఈ కార్యక్రమంలో టీబీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాజు మరియు డాక్టర్ మాధుర్య డాక్టరు ప్రియాంక డిప్యూటీ డెమో మధుసూదన్ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



# నూతన వివాహ మహోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న

మన సాక్షి గొంతు క ఖిల్లా ఘన పూర్ మండల్ ప్రతినిధి రామకృష్ణ శ్రీనివాస్ 06-06-202వనపర్తి జిల్లా కేంద్రం శ్రీ పద్మావతి శ్రీనివాస గార్డెన్స్ లొ వనపర్తి జిల్లా నమస్తే తెలంగాణ బ్యూరో శ్రీ వంగురు నరసింహ రెడ్డి (మాజీ సర్పంచ్ విపన గండ్ల)శ్రీమతి అనురాధ గార్ల కుమారుడు చి. చందన్ కుమార్ రెడ్డి.. చి. ల. సౌ శ్రీ హర్షిత ల వివాహ రీసెప్షన్ కు హాజరై వధూవరులను ఆశీర్వదించిన వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడి యోగనంద రెడ్డి

# బీజేపీ మండల కార్యశాల



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:బీజేపీ జనగామ రూరల్ మండల అధ్యక్షులు లద్దునూరి మహేష్ యాదవ్ అధ్యక్షతన భారత ప్రధాని నరేంద్ర మోదీ 11,సంవత్సరాల సుపరి పాలనా సంకల్ప సాకారం మండల కార్యశాల కార్యక్రమం స్థానిక వికాస్ డిగ్రీ కాలేజ్ నందు నిర్వహించడం జరిగింది.ఈయొక్క కార్యక్రమనికి ముఖ్య అతిధిగా జిల్లా ఉపాధ్యక్షులు దేవరాయ ఎల్లయ్య హాజరై మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు పేద ప్రజలకోశం ఎన్నో పథకాలు తీసుకువచ్చి ప్రజల ఇబ్బందిని తొలగించి దేశాన్ని విజయవంతంగా ముందుకు నడిపిస్తున్నరని అన్నారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సరికొండ విద్యాసాగర్ రెడ్డి హాజరయ్యారు.జిల్లా ఉపాధ్యక్షులు మార్క ఉపేందర్ గౌడ్,మాజీ మండల అధ్యక్షులు బండారి తిరుపతి యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి బీజ్జ రమేష్,బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సానబోయిన మహిపాల్,మండల దళిత మోర్చ అధ్యక్షులు ముక్క చందు,గాడి వెంకటేశ్వర్లు,బూత్ అధ్యక్షులు తిరుమల చారి,నర్సింగ రావు,కర్రే శ్రవణ్,దండెబోయిన కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మల్యాల లో హైమస్ లైట్ ను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



మన సాక్షి గొంతుక/మల్యాల మల్యాల మండల కేంద్రంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఇటీవల మంజూరు చేసిన హై మాస్ లైట్స్ శుక్రవారం మల్యాల కేంద్రంలో అంగడి బజార్లో వారసంతలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శనిగారపు తిరుపతి మండల కాంగ్రెస్ నాయకులు కోరేపు వెంకటేష్, మ్యాక సాయి, దూడం రామాంజనేయులు, దూస వెంకన్న, మురళి, ఆగంతపు వంశీధర్, శ్రీకోటి శ్రీకాంత్, ఇమామ్, జాఫర్, హరీష్ , చైతన్య, మహేష్,మనోజ్,సుమన్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. శుక్రవారం మల్యాల కేంద్రంలో అంగడి కావడంతో ప్రజలందరూ చాలా హర్షం వ్యక్తం చేస్తున్నారు.నాయకులు మాట్లాడుతూ ఇన్ని రోజులు సరిగ్గా వెలుతురు లేక అంగడి మార్కెట్లో ప్రజలు చాలా ఇబ్బందికి గురయ్యారు. కావున మేడిపల్లి సత్యం అన్నగారి గారి దృష్టికి తీసుకెళ్లగా వారి చొరవతో ఈరోజు ప్రారంభించడం జరిగింది.

# ఉనికిని కాపాడుకోవడానికే రాజయ్య ముసలి కన్నీరు




స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 06, (మనసాక్షి గొంతుక) :ప్రజల్లో పరపతి కోల్పోయి తమ ఉనికిని కాపాడుకోవాలనే మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య ముసలి కన్నీరు కారుస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలతో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో శిరీష్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఎలాంటి అవినీతికి తావులేకుండా పారదర్శకంగా అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తుంటే ప్రతిపక్షాల నేతలు తట్టుకోలేక పోతున్నారని అన్నారు. నియోజకవర్గ ప్రజల్లో ఆదరణ కరువైన మాజీ ఎమ్మెల్యే రాజయ్య అమాయక ప్రజలను రెచ్చగొడుతూ రాజకీయంగా పబ్బం గడుపుకుంటున్నారని దుయ్యబట్టారు. గత తొమ్మిదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పేదప్రజలకు ఒక్క ఇల్లు అయినా ఇచ్చారా అని రాజయ్యను ప్రశ్నించారు. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలోనే నియోజకవర్గంలో ఇండ్లు లేని పేదలకు 3500 ఇండ్లు మంజూరు చేయించిన ఘనత కడియం శ్రీహరికే దక్కిందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతర ప్రక్రియని, ఇండ్లురాని వారు నిరాశ చెందకూడదని రెండు, మూడు విడతల్లో దక్కుతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు పోగుల సారంగపాణి, గడ్డమీది సురేష్, సింగపురం వెంకటయ్య, తోట సత్యం, నాగరబోయిన శ్రీరాములు, గట్టు మనోహర్ బాబు, నీల శ్రీధర్, గుర్రం రాజు, అంజద్ పాషా, నీల రాములు, బూర్ల రాజు, ఆరేల్లి అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో ఎన్నో చారిత్రక విజయాలతో మోదీ ప్రభుత్వం




మన సాక్షి గొంతుక/మల్యాల 2014,2019, 2024లో వరుసగా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం , గత 11 ఏళ్లలో ఎన్నో అద్భుతాలు చేపట్టి చారిత్రక విజయాలతో ముందు కొనసాగుతుందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవ రెడ్డి అన్నారు.. బిజెపి జాతీయ అధ్యక్షులు జేబీ నడ్డా ఆదేశాల మేరకు 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం - సంకల్పంతో సాకారం పేరిట చేపట్టే వివిధ కార్యక్రమాల కోసం శుక్రవారం రోజున మల్యాల మండల కేంద్రంలో మల్యాల మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో స్థానిక బిజెపి శ్రేణులతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమర్థవంతమైన , నిర్ణయాత్మక నాయకత్వంలో , వికసిత్ భారత్ లక్ష్య సహకారం దిశగా ఆత్మవిశ్వాసం తో, ఎన్నో చారిత్రక విజయాలతో మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు విజయవంత పాలన పూర్తి చేసుకుంటున్న శుభ సందర్భంలో ఉన్నామని తెలిపారు. మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని, అదేవిధంగా ఆపరేషన్ సింధు లాంటి చారిత్రక విజయంతో దేశ ఖ్యాతి విశ్వంలో మార్మోగిపోతుంద న్నారు. జాతీయ పార్టీ పిలుపుమేరకు 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం... సంకల్పంతో సాకారం పేరిట చేపట్టాల్సిన ప్రోగ్రాంలను బిజెపి శ్రేణులు అందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



అందులో ముఖ్యంగాజూన్5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 15 వరకు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని, తల్లి పేరుతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. అలాగే 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం, 23న డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్, 25న ఎమర్జెన్సీ డే లాంటి ముఖ్య కార్యక్రమాలను ఉన్నాయని, పార్టీ సూచన పత్రంలో ఉన్న అన్ని కార్యక్రమాలను పూర్తిస్థాయిలో చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. 11 ఏళ్ల మోదీ ప్రభుత్వ విజయవంత పాలన పట్ల హర్షం వ్యక్తం చేస్తూ , ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ , ఆపరేషన్ సింధూర్ ను విజయవంతంగా చేపట్టిన భారత త్రివిదదళాలకు, ప్రధాని మోదీ కి అభినందనలు, కృతజ్ఞతలు తెలుపుతూ సమావేశంలో. తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. మాజీ ఎంపీటీసీలు సంఘని రవి. కొల్లూరు గంగాధర్. కొణిదెల రాజన్న. నేరెళ్ల శ్రవణ్ కుమార్. బొట్ల ప్రసాద్. కెల్లేటి రమేష్. ముదిగంటి రాజు. బొడిగ సురేష్. పిల్లి రాజశేఖర్. కటకం లత. అవుదుర్తి రమ. పొన్నం సాయికుమార్. సామ మైపాల్ రెడ్డి. కొను శ్రీనివాస్. జవ్వాజి రాజ్ కుమార్. నీలం రవి. నక్కా ఆనందం. భూసారపు మౌనిక్. కందుల వినోద్. గడ్డం నడిపి మల్లేశం. బూత్ కమిటీ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మోడీ పాలనలో బలమైన ఆర్థిక శక్తిగా భారత్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:మోడీ పాలనలో బలమైన ఆర్థిక శక్తిగా భారత దేశం ఎదగడం బీజేపీ మోడీ ప్రభుత్వ పరిపాలన దక్షతకు నిదర్శనం అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ అన్నారు.బీజేపీ నర్మెట్ట మండల అధ్యక్షులు ధరావత్ రాజు నాయక్ నేతృత్వంలో "11 ఏళ్లనరేంద్ర మోదీ అమృత కాలం - సంకల్పంతో సాకారం" అనే అంశంపైమండల కార్యశాల నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వారు హాజరై మాట్లాడుతూ "ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 11 ఏళ్ల పాలనలోభారత్ బలమైన ఆర్థిక శక్తిగా ఎదిగింది.ఆపరేషన్ సింధూర్ లాంటి





సాహసోపేతమైన చర్యలతో భారత్ అంతర్జాతీయంగా తన స్థానంనిరూపించుకుంది." అని తెలిపారు.అన్ని వర్గాల సంక్షేమం కోసం మోదీ ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.అలాగే బీసీ కుల గణనకు కేంద్రం ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.వచ్చే స్థానిక ఎలక్షన్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేసి నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు.అనంతరం పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శివాలయం లో మొక్కలను నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యశాల కన్వీనర్ నవీన్ రెడ్డి,కిసాన్ మోర్చ జిల్లా కార్యదర్శి బైరగొని ఆంజనేయులు,మండల ఉపాధ్యక్షులు కొన్నే రాజు,కార్యాశాల కన్వీనర్ మండల కార్యదర్శి మెతుకు సిద్ధులు,సహ కన్వీనర్ గంగం గాల్ రెడ్డి,కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు జంగిటి నాగేశ్వర్,యువమోర్చా మండల అధ్యక్షులు వైద్యం సుధాకర్,సంపత్,శివ,ధరావత్ నరేష్,వినయ్,శివారెడ్డి మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.